RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఫిబ్రవరి : 04 ఆదివారం సంపుటి : 28 సంచిక : 26




..2వ పేజీలో

## ప్రణాళికాబద్ధంగా పనిచేస్తే విజయం మనదే
### - టీడీపీ ఇన్చార్జి ఎరిక్షన్ బాబు

# కొంచెం కొత్త...కొంచెం పాత..!

### - ఎమ్మెల్యేలు కెపి అన్నా.. లకు చిత్రమైన పరిస్థితి





(అగ్ని ప్రతినిధి, మార్కాపురం) మార్కాపురం గిద్దలూరు నియోజకవర్గాల్లో రాజకీయాలు ఒక్కసారిగా మారిపోయాయి. కొంచెం కొత్త కొంచెం పాతలాగా ఇన్చార్జిల పరిస్థితి చిత్రమైన స్థితికి చేరింది. మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డిని గిద్దలూరు నుంచి పోటీ చేయించేందుకు, అలాగే గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు ను మార్కాపురం నుండి పోటీ చేయించేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. దీంతో స్వంత నియోజకవర్గం వదిలి పక్క నియోజకవర్గం లో అదృష్టం పరీక్షించుకోబోతున్నారు.మార్కాపురం నియోజకవర్గంలో గిద్దలూరు ఎమ్మెల్యే అన్న రాంబాబుకు విస్తృతంగా పరిచయాలు ఉన్నాయి. ముఖ్యంగా మార్కాపురం పట్టణంలో అన్నా రాంబాబు మిత్రమండలి పేరుతో కీలకమైన వ్యక్తులు ఇప్పటికే వైకాపాలో ఉన్నారు.వారంతా అన్నా రాంబాబు విజయానికి విశేషంగా కృషి చేయబోతున్నారు. అలాగే పొదిలి, కొనకనమిట్ల మండలాలలో అన్నా రాంబాబుకు పాత పరిచయాలు అనేకం ఉన్నాయి. ..2వ పేజీలో

## ప్రజలను మరోసారి మోసం చేసేందుకే 'సిద్ధం'
### - పాదయాత్ర ముగింపు సభలో జనసేనాని కాశీనాథ్



అగ్ని న్యూస్,మార్కాపురం:రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలను మోసం చేసేందుకు మరోసారి సిద్ధం పేరుతో వస్తున్నారని, ప్రజలు జగన్ చెప్పే మాటలకు మోసపోవద్దని జనసేన మార్కాపురం ..2వ పేజీలో

## పెద్దారవీడు మండల అభివృద్ధికి సహకరించండి
### - ఎంపీని కోరిన మండల వైసిపి నాయకులు



అగ్ని న్యూస్,ఒంగోలు: పెద్దారవీడు మండలంలోని పలు గ్రామాల అభివృద్ధి కొరకు జిల్లా ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి ని మండల వైసీపీ నాయకులు కలిశారు.ముఖ్యంగా మండలంలోని ఎస్. కొత్తపల్లి, తంగిరాల పల్లి గ్రామాలలో బస్ షెల్టర్ లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, బస్సు షెల్టర్ ఏర్పాటుకు సహకరించాలని నాయకులు ఆయనను కోరారు.స్పందించిన ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డి కచ్చితంగా ఎంపీ ..5వ పేజీలో

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి - నలుగురికి తీవ్ర గాయాలు



అగ్ని న్యూస్, గిద్దలూరు: మండలంలోని దిగువమెట్ట నల్లమల్ల అటవీ ప్రాంతంలో శనివారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఓ టాటా ఏసీ వాహనం అదుపుతప్పి ఓ వంతెనను ఢీకొంది. ఈ ఘటనలో టాటా ఏస్ వాహనంలో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా, అదే వాహనంలో ప్రయాణిస్తున్న మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడ్డ వారినిగిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయాన్ని తెలుసుకున్న గిద్దలూరు అర్బన్ సీఐ వీర సోమయ్య హుటాహుటిన గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులను పరిశీలించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.





## సచివాలయం ఆకస్మిక తనిఖీ

అగ్ని న్యూస్,గిద్దలూరు: నగర పంచాయతీ పరిధిలోని రాచర్ల రహదారి లోని ఉన్న పదవ సచివాలయాన్ని గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ వి.శ్రీనివాసరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు దస్త్రాలను,హాజరు పట్టిక ,మూమెంట్ రిజిస్టరర్ ను పరిశీలించారుఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ దిశగా అడుగులు వేయాలన్నారు. సచివాలయానికి వచ్చిన ప్రజలతో, గౌరవంతో, చిరునవ్వుతో సంభాషించి వారి సమస్యలనుగుర్తించి వెను వెంటనే పరిష్కరించాలని సచివాలయ సిబ్బందికి, వాలంటీర్లకు సూచించారు.

అగ్ని ఇప్పుడు మీ చేతిలో :

## ప్రణాళికాబద్ధంగా పనిచేస్తే విజయం మనదే - టీడీపీ ఇన్చార్జి ఎరిక్షన్ బాబు

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం:రాబోయే ఎన్నికలపై భవిష్యత్ ప్రణాళికను యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్-ఛార్జ్ గూడూరిఎరిక్షన్ బాబు మండలం యూనిట్, గ్రామాల క్లస్టర్ ఇంచార్జ్, యూనిట్ ఇంచార్జ్ లు, బూత్ ఇంచార్జ్ లు, ముఖ్య నాయకులతో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించి టిడిపి నాయకులతో సమావేశం అయ్యారు. ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అలాగే రాబోయే ఎన్నికలపై కార్యాచరణను నాయకులకు వివరించారు. ప్రణాళికాబద్ధంగా పనిచేస్తే విజయం మనదే అని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్ లు, యూనిట్ ఇంచార్జ్ లు, బూత్ ఇంచార్జ్ లు, టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొంచెం కొత్త...కొంచెం పాత..!

తర్లుపాడు మండలంలో కీలకమైన వ్యక్తులతో అన్నాకు సత్సంబంధాలు ఉన్నాయి. ఇక మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి కి గిద్దలూరు నియోజకవర్గంలో పరిచయాలు కూడా తక్కువేమీ కాదు. ఎమ్మెల్యే తండ్రి, మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డి కి గిద్దలూరు నియోజకవర్గంతో మంచి పరిచయాలు ఉన్నాయి. గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, స్వర్గీయ పగడాల రామయ్య తో పటిష్ఠమైన బంధం ఉంది. రామయ్య అనుచరులు ఇప్పటి వరకు అన్నా రాంబాబు వెంటనే ఉన్నారు. వారు ఇప్పుడు నాగార్జున రెడ్డి తో నడవనున్నారు. అలాగే ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి మామ, కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి కి కంభం, అర్ధవీడు, బేస్తవారపేట మండలంలోని అనేక మంది ముఖ్య నాయకులతో పరిచయాలు ఉన్నాయి. పట్టుమని పది రోజులు కష్టపడితే ఇరువురు ఎమ్మెల్యే లు కొత్త నియోజకవర్గం లో కుదుటపడే అవకాశం ఉంది. మరి ప్రత్యర్థులు ఎవరో తేలితే కానీ విజయావకాశాలు ఎవరికి ఉంటాయో తేలుతుంది.

## ప్రజలను మరోసారి మోసం చేసేందుకే 'సిద్ధం'

నియోజకవర్గ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, వైపాలెం టిడిపి ఇన్చార్జ్ గూడూరు ఎరిక్షన్ బాబు, సిపిఎం, సిపిఐ, ఆప్ పార్టీల నేతలు డి సోమయ్య, అందే నాసరయ్య, సుదర్శన్ లతో కలిసి వెలుగొండ పాదయాత్ర ముగింపు సభలో పేర్కొన్నారు. శనివారం రాత్రి పాదయాత్ర ముగింపు సందర్భంగా పెద్దారవీడు మండలం సుంకేసుల డ్యామ్ వద్ద ఏర్పాటుచేసిన బహిరంగ సభకు జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్ అధ్యక్షత వహించారు. ఈ సభలో వారు మాట్లాడుతూ జగన్ ఏడాదిలో వెలుగొండ పూర్తి చేస్తామని చెప్పారనీ కానీ నేటికీ అతిగతి లేదనీనిర్వాసితులను పట్టించుకో లేదన్నారు. మార్కాపురం జిల్లా ఆవశ్యకతను గుర్తించలేదనీ ఎలాంటి అభివృద్ధి లేకపోగా వెనుకబడ్డ మార్కాపురం మరింత కరువుగా తయారైందన్నారు. ఇకపై వచ్చే ఎన్నికల్లో ఈ ప్రాంతంలోవైసిపి నేతలను నిలదీయాలని పిలుపునిచ్చారు. టీడీపీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ జిల్లా ఏర్పాటు,వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం విషయంలో అధికార వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ప్రజలనుమోసం చేసింది అని విమర్శించారు. వెలుగొండ కోసం, మార్కాపురం జిల్లా కోసం మార్కాపురం నియోజకవర్గ వ్యాప్తంగా పాదయాత్ర చేపట్టిన జనసేన పార్టీ నేత ఇమ్మడి కాశీనాథ్ ను పలువురు అభినందించారు.

## ఆడుదాం ఆంధ్రా పోటీల్లో ఎన్ ఎస్ కళాశాల విద్యార్థుల ప్రతిభ




అగ్ని న్యూస్,మార్కాపురం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీల్లో ఎన్ ఎస్ అగ్రికల్చర్ విద్యార్థులు యోగిత, దేవ దివ్యని, గోపిక, చందన, పూజిత రెడ్డి, మాధురి, స్వప్న, పూజిత,లక్ష్మీ ప్రసన్న జాహ్నవి లు జనవరి 24న యర్రగొండపాలెం నియోజకవర్గంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయిలో వాలీబాల్ టోర్నమెంట్లో మొదటి స్థానాన్ని చేసుకున్నారని కళాశాల చైర్మన్ నాదెళ్ల చంద్రమౌళి తెలిపారు. జనవరి 31వ తేదీన నిర్వహించిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో మూడవ స్థానాన్ని కనీసం చేసుకున్నారని ఫిబ్రవరి 3వ తేదీన జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ చేతుల మీదుగా మూడో బహుమతిని అందుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఆర్ వి ఎస్ కే రెడ్డి అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల విజయాలతో కీలక పాత్ర పోషించిన ఫిజికల్ డైరెక్టర్ మహేష్ ను అభినందించారు.

## గుక్కెడు నీళ్లు ఇమ్మంటు వినూత్న నిరసన



అగ్ని న్యూస్,దోర్నాల:దోర్నాల మండలం తిమ్మాపురం ఎస్సీ పాలెం గ్రామంలో తాగునీటి కష్టాలపై విసుగు చెందిన ప్రజలు తప్పెట్లతో నిరసనవ్యక్తం చేశారు.తాగునీటి సమస్య తీర్చాలంటూ పంచాయితీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.ఖాళీ బిందెలతో రహదారిపై బైఠాయించి తప్పెట్లు కొడుతూ నిరసన వ్యక్తం చేశారు.దీంతో ట్రాఫిక్ నిలిచి పోయింది.

## క్రీడాకారులను అభినందించిన ఉపాధ్యాయ బృందం



అగ్ని న్యూస్, త్రిపురాంతకం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం....ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఒంగోలులోని ఆనంద్ మినీ స్టేడియంలో శుక్రవారం జిల్లా స్థాయిలో నిర్వహించిన ఖో ఖో ఆటల పోటీలలో త్రిపురాంతకం మండలం గొల్లపల్లి గ్రామ సచివాలయ క్రీడాకారులు తమ ప్రతిభ కనపరచి జిల్లా స్థాయిలో విజయం సాధించి మూడవ స్థానంలో నిలిచారు.ఈ సందర్భంగా గొల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం శనివారం నిర్వహించిన కార్యక్రమంలో క్రీడాకారులను అభినందించారు.

పంతులు
మెస్
యన్.యస్.నగర్, మార్కాపురం
టి.శివకేశవ
9885934854, 6281798511



## కంభం చెరువును పరిరక్షించి అభివృద్ధి చేయాలి - బీజేపీ

అగ్ని న్యూస్,మార్కాపురం: కంభం చెరువును పరిరక్షించి అభివృద్ధి చేయాలని మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా ను, బిజెపి అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి పి వి కృష్ణారావు కోరారు. భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా నాయకులతో కలిసి ఆయన ఆసియా ఖండంలోనే అతిపెద్ద చెరువు అయిన కంభం చెరువు అభివృద్ధి చేయాలని కోరారు.వందల ఏళ్ల చరిత్ర కలిగిన కంభం చెరువు ని పర్యాటక కేంద్రం చేస్తామని ప్రగల్భాలు పలుకుతూ నిధులు కేటాయించకుండా కాలయాపన చేస్తూ అధికార పార్టీ నాయకులు చెరువును ఆదాయ వనరులుగా చూస్తున్నారు అని అన్నారు.జెసిబి లు, ట్రాక్టర్లు పెట్టి మట్టి తోలుకొని అమ్ముకుంటున్నారని వారిని కట్టడి చేసి ఎన్నో వేల ఎకరాలకు నీరందిస్తున్నటువంటి చెరువుని అభివృద్ధి చేయాలని కోరారు. అభివృద్ధి చేయడం రాష్ట్ర ప్రభుత్వానికి చేతకాకపోతే సరైన ప్రతిపాదనలు సిద్ధం చేసి కేంద్రం దృష్టికి తీసుకువెళ్తే నిధులు మంజూరు చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బి కృష్ణ, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు రమేష్ రెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## కమనీయంగా చెన్నకేశవ స్వామి శాంతి కళ్యాణం

అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణ ప్రజల ఇలవేల్పు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి శాంతి కళ్యాణం శనివారం కమనీయంగా జరిగింది. స్వామి అమ్మవార్లను ఆలయ ప్రధాన అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఉభయదాతలుగా బుస్సెట్టి కిషోర్ ఊర్మిళ, బిగ్గమల్లె వెంకట రమణయ్య లీలావతి, తాడువాయి చంద్ర శేఖర్, వుటుకూరి రాజేష్ గాయత్రి దంపతులు పాల్గొన్నారు. శాంతి కల్యాణం ఏర్పాట్లను ఈ.వో గొలమారి శ్రీనివాసరెడ్డి పర్యవేక్షించారు.

## నూతనకమిషనర్ ను కలసిన వి.ఆర్.ఓ లు



అగ్నిన్యూస్, గిద్దలూరు: నగర పంచాయతీ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన వి. శ్రీనివాస రావు ను జిల్లా వీఆర్వో సంఘం అధ్యక్షుడు వై పి రంగయ్య అధ్వర్యంలో వి ఆర్ ఓ లు కలసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వి. ఆర్.ఓ లు నాగేంద్ర, రామ లింగేశ్వర రావు, రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## దృష్టి లోపాల నివారణకు సహకారం అందిస్తాం




అగ్ని న్యూస్, కంభం: మండలంలోని ఎల్ కోట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు, అంగన్వాడీ చిన్నారులకు శనివారం కంటి పరీక్షలను నిర్వహించారు. మండలంలోని ఎల్ వి ప్రసాద్ కంటి పరీక్షా కేంద్రం విజన్ టెక్నీషియన్ ఇళ్లూరి.సుకుమార్ పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి, దృష్టి లోపాలున్న చిన్నారుల తదుపరి చికిత్సకై మండల కేంద్రంలోని ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రికి రావలసినదిగా తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వై.వేణుగోపాల చారి, ఉపాధ్యాయుడు సాకం కృష్ణ రంగారెడ్డి విద్యార్థులకు, కంటి ఆరోగ్యం కోసం తీసుకోవలసిన జాగ్రత్తలను సూచిస్తూ, పౌష్టికాహార ప్రాముఖ్యతను వివరించారు. కంటి సమస్యలున్న చిన్నారులకు ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకువచ్చి పాఠశాల విద్యార్థుల్లో దృష్టి లోపాలను నివారించేందుకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు. విద్యార్థుల ఆరోగ్య సంక్షేమం పట్ల ఉపాధ్యాయులకు గల శ్రద్ధను పలువురు ప్రశంసిస్తున్నారు.

## రజక సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు



అగ్ని న్యూస్, గిద్దలూరు: పట్టణంలోని కొంగలవీడు రోడ్డులో మడియాల స్వామి గుడి ఆవరణలో రజక సేవా సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు చేశారు. కమిటీ గౌరవ అధ్యక్షులు గా కొమరోలు శ్రీనివాసులు,అలసందల పల్లె పాండు , రజక సంఘం అధ్యక్షులు గా పాలకవీటి బాల చెన్నయ్య, కార్యదర్శి సలిజాముల పెద్ద కాదరయ్య ని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణంలోని రజక సోదరులందరూ పాల్గొన్నారు.

# ఖైదీల పట్ల అంకిత భావంతో ఉండాలి



అగ్ని న్యూస్,గిద్దలూరు: ఖైదీల పట్ల అంకిత భావంతో ఉండాలనీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి కె.శ్యామ్ బాబు తెలిపారు. స్థానిక సబ్ జైల్ లో ఉన్న ఖైదీలలో 18 నుండి 22 సంవత్సరాల లోపు యువతి, యువకులను శనివారం పర్యవేక్షించారు.ఖైదీల కేసుల వివరములు, ఆరోగ్య, కుటుంబ వివరములు తెలుసుకున్నారు.10 మంది మగ ఖైదీలు, ఒక ఆడ ఖైదీ ఉన్నట్లు అధికారులు తెలిపారు.న్యాయవాదిని ఏర్పాటు చేసుకోలేని ఖైదీలకు మండల న్యాయ సేవాదికార సంస్థ తరుపున ఉచితంగా న్యాయవ్యాధిని ఏర్పాటు చేస్తామని తెలిపారు. సబ్ జైల్ లోని స్టోర్ రూమ్,భోజన శాల,విశ్రాంతి గదులను క్షుణ్ణంగా తనిఖీ చేసి,జైల్ అధికారులకు కొన్ని సలహాలు,సూచనలు చేశారు.అదేవిధంగా మార్కాపురం, దర్శి జైల్ ను సందర్శించారు.ఈ కార్యక్రమంలో జైల్ సూపరింటెండెంట్ యూ.లింగా రెడ్డి,పారా లీగల్ వాలంటీర్ అద్దంకి. మధుసూదనరావు,కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.



# కులగణ సర్వే పక్కాగా అమలు

### - క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న ఎంపీడీవో రాజ్ కుమార్

అగ్ని న్యూస్, పెద్దారవీడు: కులగణన సర్వేను పక్కాగా నిర్వహించాలని వాలంటీర్ లు, సచివాలయ సిబ్బందికి తెల్పి చెప్పున్నట్లు పెద్దారవీడు ఎంపీడీవో రాజ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం పంచాయతీ కార్యదర్శులు వాలంటీర్లు చేసినటువంటి కులగణన సర్వేను ఎంపీడీవో పరిశీలించారు. వాలంటీర్లు చేసినటువంటి కులగణన సర్వేను తప్పులు ఏమైనా ఉన్నాయేమో అని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పెద్దారవీడు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో చేస్తున్న కులగణన సర్వేను సంబంధిత అధికారులు వాలంటీర్లు పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు.కుటుంబ యజమానిని అన్ని వివరాలు అడిగి క్షుణ్ణంగా అన్ని తెలుసుకొని కులగణన సర్వేలో నమోదు చేయాలని ఆయన సూచించారు.కులగణన సర్వేలో ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని ఎంపీడీవో రాజ్ కుమార్ అన్నారు.అనంతరం పెద్దారవీడు సర్పంచి దుగ్గె%శీ% చెన్నమ్మ ను కులగణన సర్వేలో పూర్తిస్థాయిలో సిటిజన్ ఔట్ రిచ్ యాప్ ద్వారా అన్ని వివరాలు నమోదు చేశారా లేదా అడిగి తెలుసుకున్నారు. దీంతో పాటుగా కులగణన సిటిజన్ ఔట్ రిచ్ యాప్ లో ఆమె వివరాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల యువజన విభాగ యూత్ అధ్యక్షులు డి దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## అద్వానీకి భారత రత్న పట్ల హర్షాతిరేకాలు



అగ్ని న్యూస్,మార్కాపురం: ఎల్ కె అద్వానీకి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించడంతో మార్కాపురం భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ కార్యాలయం వద్ద పివి కృష్ణారావు ఆధ్వర్యంలో స్వీట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ కో కన్వీనర్ దేవిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ 1967లో ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడిగా ప్రారంభమైన రాజకీయ ప్రస్థానం 1970లో రాజ్యసభకు ఎన్నికై 1973 లో జన సంఘ అధ్యక్షుడిగా ఎన్నికై రాజ్యసభలో ప్రతిపక్షనేతగా 1990 సోమనాథ్ నుంచి అయోధ్య వరకు రథయాత్ర నిర్వహించి హిందువుల్లో చైతన్యం తీసుకువచ్చిన మహానేత వెయ్యి కిలోమీటర్ల రథయాత్ర నిర్వహించి నేడు అయోధ్యలో రామ్‌లీలా ప్రతిష్టకు కారకులయ్యారని తెలిపారు. వీరికి భారత రత్న ఇవ్వడం భారతదేశ ప్రజలందరూ కూడా ఆనందం వ్యక్తపరుస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొట్టి సుబ్బారావు,శీను, రంగారావు, జి వి రెడ్డి, కొండలరావు, సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి, కరీం భాష లు పాల్గొన్నారు.


## పెద్దారవీడు మండల అభివృద్ధికి సహకరించండి

నిధుల ద్వారా రెండు గ్రామాలకి బస్సు సెంటర్, మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు మండలానికి చేస్తానని వారికి తెలియజేశారు. ఈ సందర్భంగా రేగుమానుపల్లి పంచాయతీకి మరికొన్ని గ్రామాలకు ఎంపీ నిధులను మంజూరు చేయడం జరిగింది. పెద్దారవీడు మండల మాజీ ఎంపీపీ ఏరువా కోటిరెడ్డి, వైయస్సార్సీపి మండల పార్టీ ఉపాధ్యక్షులు తోకల ఆవులయ్య యాదవ్, ఎస్. కొత్తపల్లి సర్పంచ్ వెన్న సంజీవ శివకృష్ణారెడ్డి లు ఎంపీ మాకొండ శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, బొకే అందజేసి అభినందనలు తెలిపారు.



## జిల్లా స్థాయి క్రీడాకారులను అభినందించిన ఎంపీడీవో

అగ్ని న్యూస్,మార్కాపురం: యం పి డి ఓ తోట చందన ఆడుదాం ఆంధ్ర క్రీడల్లో జిల్లా స్థాయిలో పాల్గొన్న మార్కాపురం కబడ్డీ క్రీడాకారులను అభినందించారు. జిల్లా క్రీడల్లో ఒంగోలు జట్టుతో ఉత్కంఠ భరితం గా జరిగిన ఫైనల్ పోరులో మార్కాపురం జట్టు రన్నరప్‌గా నిలిచారు. ఈ సందర్భంగా కెప్టెన్ శివ, దూదేకుల రహీమ్ జట్టు కోచ్ జి సతీష్, క్రీడాకారులు శ్రీను, శివరామ్, కార్తీక్, మెహబూబ్, ప్రేమ్ కుమార్ కు ఆమె అభినందనలు తెలిపారు.



ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## భవిష్యత్ కార్యాచరణపై బి ఎల్ ఓ లతో సమావేశం



అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మార్కాపురం మండలంలోని పెద్దనాగులవరం, నికరంపల్లి, చింతగుంట, తిప్పాయపాలెం, మిట్టమిదిపల్లి, బోడిచర్ల, వేములకోట గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ తెలుగుదేశం నాయకులు, బూత్ కమిటీ సభ్యులతో సమావేశమై భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామానుజుల రెడ్డి, తర్లుపాడు అధ్యక్షులు ఉడుముల చిన్నపరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు, రమణారెడ్డి, నాయకులు, ఆయా గ్రామాల బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన సిఐ వీర సోమయ్య




అగ్ని న్యూస్, గిద్దలూరు: గిద్దలూరు పట్టణం పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా కట్టుదిట్టంగా వ్యవహరిస్తామని సీఐ వీర సోమయ్య వెల్లడించారు.అర్బన్ నూతన సిఐ గా వీర సోమయ్య శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో గుంటూరులో విధులు నిర్వహిస్తూ వీర సోమయ్య బదిలీపై గిద్దలూరు అర్బన్ సిఐ గా వచ్చారు.గతంలో ఇక్కడ పనిచేస్తున్న సీఐ దేవప్రభాకర్ గుంటూరులోని లాలాపేటకు బదిలీ అయ్యారు .



RK అగ్ని న్యూస్ The Power Of Truth



# ఈ నెల 6న దివ్యాంగులకు ఉచితంగా ఆలింకో సంస్థ వారి ఉపకరణములు పంపిణీ

### - సహాయ సంచాలకులు అర్చన

అగ్ని న్యూస్,మార్కాపురం: 6వ తేదీన దివ్యాంగులు, వయో వృద్ధులుకు ఆలింకొ సంస్థ హైదరాబాద్ వారు మంజూరు చేసిన ఉపకరణములను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు ప్రకాశం జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయ సంస్థ జిల్లా మేనేజర్ మరియు సహాయ సంచాలకులు జి అర్చన తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ ఆధ్వర్యములో మార్కాపురం మార్కెట్ యార్డు అవరణలో శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ అలిం కో సారధ్యంలో 2020జనవరిలో మార్కాపురం, యర్రగొండపాలెంలలో ఉపకరణముల మంజూరుకు గుర్తింపు శిబిరం నిర్వహించారు. ఆ శిబిరంలలో అర్హులను ఎంపిక చేసియున్నారు. వీరందరికీ అప్పటిలో నమోదు చేసిన వీల్ చైర్స్, ట్రై సైకిల్స్, బ్యాటరీ ఆపరేటడ్ ట్రై సైకిల్స్, సంక కర్రలు, అందుల చేతి కర్రలు, శ్రవణ యంత్రములు తదితర ఉపకరణముల ఉచితంగా అందచేయనున్నట్లు ఆమె చెప్పారు.అప్పటిలో ఈ శిబిరమునకు హజరై రశీదు పొందిన దివ్యాంగులు మరియు వయో వృద్ధులు అందరూ సదరు రశీదుతో పాటు సదరం సర్టిఫికేట్, ఆధార్ కార్డు,ఆదాయసర్టిఫికెట్,యూ డి ఐ డి కార్డు, మూడు ఫోటోలు తీసుకొని ఉదయం 9 గంటలకు మార్కెట్ యార్డు కార్యాలయమునకు హాజరు కావలసిందిగా జి అర్చన కోరారు.











V GROW
DEVELOPERS
సిరి క్షేత్రం
తక్కువ పెట్టుబడి.. ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...
60 ఎకరాల విస్తీర్ణంలో
గజం కేవలం
746/-
రూపాయిలు మాత్రమే
మార్కాపురం మునిసిపాలిటి కి మరియు తర్లుపాడు మండల
కేంద్రానికి చేరువలో ఉన్న ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్
మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822
30 అడుగుల రోడ్లతో, మెరుగైన సదుపాయాలతో, రెండు వైపులా హైవేని
కనెక్ట్ చేసే ఆర్ & బి రోడ్లను కలిగిన ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్.
కంపెని డైరెక్టర్స్: మేడం సత్యనారాయణ,
దొంతిరెడ్డి వెంకటరెడ్డి, జవ్వాజి సాయికృష్ణ


08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
శశాంక్ ENT హాస్పిటల్
BALAJI INN
A.C DINING HALL